నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# సూర్యాపేట
శుక్రవారం 27 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 27, 2023
SURYAPET
పేజీలు PAGES : 12


ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి..

# మునుగోడు బాధ్యత నాది

ఉప ఎన్నిక హామీల్లో 90 శాతం పూర్తి

ఫ్లోరైడ్ గోస తీర్చింది బీఆర్ఎస్ పార్టీనే

ఏడాదిన్నరలో డిండి ఎత్తిపోతలతో నీళ్లిస్తా

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఉన్న కరెంట్ పోతది

రోజుకో పార్టీ మారేటోళ్లకు బుద్ధి చెప్పాలి

ఉప ఎన్నికల చైతన్యాన్ని మరోసారి చూపెట్టాలి

ఆలోచించి ఓటేయండి..

మునుగోడును కాపాడుకోండి

మునుగోడు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్




మునుగోడు ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ప్రజలకు నమస్కరిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

'గతంలో ఉప ఎన్నిక జరిగితే మీరు అందరూ మంచి తీర్పు ఇచ్చారు. పార్టీ తరపున, ప్రభుత్వం తరపున ఇచ్చిన హామీల్లో 90 శాతం పనులు చేసినం. చండూరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశాం. వంద పడకల హాస్పిటల్ నిర్మాణమవుతున్నది. మిగతా పనులన్నీ మీ కండ్ల ముందున్నయ్. ఎన్నికలు వచ్చినప్పుడు నేను మిమ్మల్ని కోరేది ఒక్కటే.. ఉప ఎన్నికల్లోనూ కోరిన.. ఈ సారి కూడా కోరుతున్నా. మునుగోడులో ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి.. మునుగోడు అభివృద్ధి బాధ్యత నాది' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఫ్లోరైడ్ గోసను తీర్చిన పార్టీ బీఆర్ఎస్సే. డిండి ద్వారా ఏడాది, ఏడాదిన్నరలోనే రెండు లక్షల ఎకరాలకు సాగునీళ్లు ఇచ్చే పూర్తి బాధ్యత నాదే. అందుకే మునుగోడులో మరోసారి ఉప ఎన్నికల చైతన్యాన్ని ప్రదర్శించి బీఆర్ఎస్‌ను గెలిపించాలి. రోజుకో పార్టీ మారేటోళ్లకు బుద్ధి చెప్పాలి' అని కోరారు. కాంగ్రెస్‌తో ఐదు గంటల కరెంట్ కూడా రాదని, ఓటు మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది కాబట్టి ప్రజలు ఆలోచించి మునుగోడు బాగు కోసం ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గురువారం మునుగోడులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో నియోజకవర్గ ప్రజలనుద్దేశించి సీఎం కేసీఆర్ ప్రసంగించారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ)*

II లో..

## పదేండ్లలో వందేండ్ల అభివృద్ధి

దేశానికే ఆదర్శం బీఆర్ఎస్ సర్కార్



కుడకుడ ఎస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కొండంత భరోసా

సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో ఎన్నికల ప్రచారం ప్రారంభం

మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు

గడపగడపకూ వెళ్లి మ్యానిఫెస్టోను వివరించిన మంత్రి

3 లో..

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన భరోసా అని, మన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రెండో వార్డు ఎస్సీ కాలనీలో మంత్రి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మొదటగా సవారి లక్ష్మమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని, విపక్షాల కుట్రలను తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మంత్రికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివి కూడా అమలు చేశామన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ అభివృద్ధి నెక్స్ట్ లెవల్‌కు చేరబోతుందని, ప్రజలు బీఆర్ఎస్ సర్కారుకు అండగా నిలువాలని కోరారు.

*– సూర్యాపేట టౌన్, అక్టోబర్ 26*

## కాంగ్రెస్‌పై భగ్గుమన్న రైతాంగం

రైతు బంధు సాయం నిలిపివేసే కుట్రపై ఆగ్రహం

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతు నోట్లో మట్టి కొడతారా?

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్నదాత ఆందోళనలు

కాంగ్రెస్, ఆ పార్టీ నాయకుల దిష్టిబొమ్మల దహనం

రైతులకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ శ్రేణులు

7 లో..



మునగాలలో రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్